## మాజీ మంత్రి నాయిని నర్సింహారెడ్డి వర్ధంతి



తండాబస్తీలో నాయిని నర్సింహారెడ్డి విగ్రహానికి నివాళులర్పిస్తున్న వి.శ్రీనివాస్‌రెడ్డి, సమతారెడ్డి, దేవేందర్‌రెడ్డి

చిక్కడపల్లి, అక్టోబర్ 22 : నాయిని నర్సింహారెడ్డి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం రాష్ట్ర మాజీ హోం మంత్రి నాయిని నర్సింహారెడ్డి వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా లంబాడి తండాబస్తీలో నాయిని నర్సింహారెడ్డి విగ్రహానికి మాజీ కార్పొరేటర్ వి.శ్రీనివాస్ రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఫౌండేషన్ అధ్యక్షురాలు వి.సమతారెడ్డి, ఉపాధ్యక్షుడు నాయిని దేవేందర్‌రెడ్డితో కలిసి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.

**గాంధీనగర్‌లో..** గాంధీనగర్‌లో జరిగిన నాయిని వర్ధంతి కార్యక్రమానికి ముఠా జయసింహ హాజరై నాయిని చిత్ర పాటనికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు పాశం రవి, శ్రీనివాస్, పున్న సత్యనారాయణ, దేవయ్య, బత్తుల కిరణ్, దినేశ్, అశోక్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.




గాంధీనగర్‌లో నాయిని నర్సింహారెడ్డి చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ముఠా జయసింహ తదితరులు

# ఒక్కేసి పువ్వేసి చందమామ..

ముషీరాబాద్ జోన్ బృందం, అక్టోబర్ 22: రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలు..మహిళలు, యువతులు ఆటా పాటలతో సద్దుల బతుకమ్మ వేడుకలు ముషీరాబాద్ నియోజకవర్గంలో అంగరంగ వైభవంగా జరిగాయి. చారిత్రాత్మక, ఆడపడుచుల ప్రత్యేకత కలిగిన పూల పండుగ అయిన బతకమ్మ వేడుకలు అట్టహాసంగా జరిగాయి. వివిధ బస్తీలు, కాలనీల్లో ఒక్క చోట చేరిన మహిళలు బతుకమ్మ పాటలతో హోరెత్తించారు. ఆనందోత్సాహాల నడుమ సాగిన బతుకమ్మ వేడుకలు తెలంగాణ ప్రత్యేకతను చాటిచెప్పాయి. బతుక్మ ఆడిపాడి సందడి చేసిన మహిళలు అనంతరం ఆయా కాలనీలు, బస్తీల్లో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన నీటి తొట్టిలతో బతుకమ్మలను నిమజ్జనం చేశారు. రాజకీయ పార్టీల ఐక్యవేదిక ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలు ఘనంగా జరిగాయి. ఐక్యవేదిక నాయకులు కె.మాధవ్, నేత శ్రీనివాస్, శ్యామ్ సుందర్, బి.శ్రీనివాస్‌రెడ్డి, సయ్యద్ అస్లాం, ర్యాగటి నరేశ్, విజయ్‌కుమార్ యాదవ్, సురేష్‌లు పాల్గొన్నారు.



వివేక్‌నగర్ బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ ముఠా పద్మ తదితరులు



ఇందిరాపార్కులో బతుకమ్మ ఆడుతున్న మహిళలు



రాంనగర్‌లో బతుకమ్మ ఆడుతున్న మహిళలు, యువతులు



నీటికొలనులో బతుకమ్మలను నిమ్మజ్జనం చేస్తున్న మహిళలు



గాంధీనగర్ కార్పొరేటర్ పావని ఆధ్వర్యంలో జరిగిన బతుకమ్మ సంబురాల్లో పాల్గొన్న రాజ్యాసభ సభ్యుడు డాక్టర్ కె.లక్ష్మణ్, కావ్యారెడ్డి తదితరులు



రాంనగర్ గుండు వద్ద జరిగిన బతుకమ్మ వేడుకల్లో పాల్గొన్న మహిళలు

# దుర్గా దేవిగా అమ్మవారు దర్శనం

కవాడిగూడ/ చిక్కడపల్లి, అక్టోబర్ 22 : చిక్కడపల్లి వివేక్‌నగర్ శ్రీ ఆంజనేయ స్వామి దేవాలయంలో ప్రాంగణంలోని శ్రీ భువనేశ్వరీదేవి అమ్మవారు ఆదివారం దుర్గా దేవి అలంకరణలో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై పూజలు చేశారు. అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు.

**గాంధీనగర్లో ..** గాంధీనగర్ డివిజన్ జవహర్‌నరగ్‌లో జై మాతాదీ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపంలో ఆదివారం ఎమ్మెల్యే ముఠా గోపాల్ దర్శించుకుని పూజలు చేశారు.

**కట్టమైసమ్మ దేవాలయంలో చండీ హోమం..**

కవాడిగూడ లోయర్ ట్యాంక్‌బండ్‌లోని శ్రీ కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో శ్రీ రాజరాజేశ్వరీ దేవి అలంకరణలో దర్గామాత అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు.



పూర్ణాహుతి హోమం నిర్వహిస్తున్న ఆలయ కమిటీ చైర్మన్ గౌతమ్‌కుమార్



శ్రీ కనకాల కట్టమైసమ్మ దేవాలయంలో దుర్గామాత అమ్మవారు



జవహర్‌నగర్‌లో ఏర్పాటు అమ్మవారిని దర్శించుకుంటున్న ఎమ్మెల్యే ముఠా గోపాల్



దోమలగూడ వినాయక్‌నగర్‌లో ఏర్పాటు చేసిన అమ్మవారి మండపం పూజల్లో పాల్గొన్న పరుశ రామ్ తదితరులు